


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
EVENING EDITION
పేజీలు: 02
PM




వార్


ELECTION SPECIAL 2023

# ఆదికేశవ రివ్యూ

మెగా మేనల్లుడు పంజా వైష్ణవ్ తేజ్ హీరోగా శ్రీలీల హీరోయిన్ గా దర్శకుడు ఎన్ శ్రీకాంత్ రెడ్డి తెరకెక్కించిన లేటెస్ట్ మాస్ చిత్రం "ఆదికేశవ". మరి ఈరోజు థియేటర్స్ లోకి వచ్చిన ఈ చిత్రం ఎలా ఉందో సమీక్షలో తెలుసుకుందాం రండి.

**కథ:** ఇక కథలోకి వస్తే..రాయలసీమకి చెందిన అత్యంత క్రూరుడు చెంగారెడ్డి(జోజు జార్జ్). తన మైనింగ్స్ లో చిన్న చిన్న పిల్లలను పనికి పెట్టి తన ఊరినే హింసిస్తూ ఉంటాడు. అలా మరోపక్క బాలు(పంజా వైష్ణవ్ తేజ్) హైదరాబాద్ లో కొన్ని సీరియస్ గొడవలు పడుతూ ఉద్యోగం లేకుండా తిరుగుతూ ఉంటాడు. ఓ రోజు తన తల్లి(రాధికా) కోరిక మేరకు ఎర్తి కాస్మటిక్స్ అనే కంపెనీలో ఆ కంపెనీ సీఈఓ అయినటువంటి చిత్ర(శ్రీలీల) ని మొదటి చూపు లోనే ప్రేమించి అక్కడే జాయిన్ అవుతాడు. ఇక అక్కడ నుంచి కథ ఎలా మలుపు తిరిగింది? వీరికి ఆ చెంగారెడ్డికి ఏమన్నా కనెక్షన్ ఉందా? ఉంటే అది ఎంతవరకు వెళ్ళింది? చెంగారెడ్డి అక్రమాలను బాలు ఎందుకు అడ్డుకోవాల్సి వస్తుంది అనేది తెలియాలి ఈ సినిమా చూడాలి.

**ప్లస్ పాయింట్స్:** యంగ్ హీరో వైష్ణవ్ తేజ్ మొదటి సారి ఓ ఫుల్ మాస్ రోల్ లో కనిపించి ఇంప్రెస్ చేస్తాడు అని చెప్పాలి. ఓ మాస్ హీరోగా కూడా తాను బాగానే ఫిట్ అయ్యి మంచి స్క్రీన్ ప్రెజెన్స్ అండ్ యాక్షన్ లో అయితే తాను ఆకట్టుకుంటాడు. అలాగే హీరోయిన్ శ్రీలీల కూడా మంచి లుక్స్ అండ్ ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్ తో ఆకట్టుకుంటుంది. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ సాంగ్స్ లో వీరిద్దరి ఎనర్జీ కూడా బాగుంది. ఇంకా కొన్ని సీన్స్ లో అక్కడక్కడా కామెడీ కూడా బావుంది. ఇక యాక్షన్ ఎలిమెంట్స్ కి వస్తే మేకర్స్ మొదటి




నుంచి చెప్తున్నట్టుగా కొత్తరకం వైలెన్స్ నే చూపించాడు. మాస్ లో కాస్త కొత్తరకం యాక్షన్ అంశాలు కోరుకునేవారికి ఆదికేశవలో మాస్ ఎలిమెంట్స్ మరియు ఫైట్స్ మెప్పించవచ్చు. అలాగే నటుడు జోజు జార్జ్ విలన్ గా సెట్ అయ్యారు. మంచి నటన కూడా కనబరిచారు. ఇంకా రాధికా, సుమన్ తదితరులు తమ పాత్రల పరిధి మేరకు ఆకట్టుకుంటారు.

3ఈ సినిమాలో ప్రధాన బలహీనత అసలు సరైన కథ కథనాలు లేకపోవడం అని చెప్పాలి. మాస్ మూమెంట్స్ బాగున్నప్పటికీ వాటికి అనుగుణంగా కనిపించే కథా కథనాలు నీరస పరుస్తాయి. ఇప్పటికే చాలా సినిమాల్లో చూసేసిన అదే రెగ్యులర్ లైన్ ఈ సినిమాలో కూడా ఉంది. పైగా ఈ మధ్య కాలంలో వచ్చిన సినిమాలు కూడా చాలానే ఈ సినిమా చూస్తున్నంతసేపు గుర్తొస్తాయి. ఇక ఆ ట్విస్ట్ లు కూడా ఏమాత్రం మెప్పించవు. సినిమా చిన్నదే అయినప్పటికీ కొన్ని చోట్ల బోర్ కొట్టిస్తుంది. ఫస్టాఫ్ ని మెయిన్ ప్లాట్ లోకి తీసుకెళ్లేందుకు పాటలు అవీ పెట్టి ఫోర్స్డ్ గా తెరకెక్కించిన భావన అయితే కలుగుతుంది. ఇక విలక్షణ నటుడు జోజు జార్జ్ కి మరింత స్క్రీన్ స్పేస్ ఇచ్చి ఉంటే బాగుండేది. తన పాత్ర లిమిటెడ్ గానే ఈ సినిమా కనిపిస్తుంది. తన పాత్ర సహా ఇంకా పలు సన్నివేశాలను మరికాస్త బెటర్ గా డిజైన్ చేయాల్సింది.

సాంకేతిక వర్గం: ఈ సినిమాలో నిర్మాణ విలువలు బాగున్నాయి. టెక్నికల్ టీం లో జివి ప్రకాష్ సంగీతం బాగుంది. పాటలు పర్వాలేదు. బ్యాక్గ్రౌండ్ స్కోర్ కొన్ని చోట్ల బాగుంది. సినిమాటోగ్రఫీ ఎడిటింగ్ పర్వాలేదు. ఫైట్స్ ని బాగా కంపోజ్ చేశారు.

ఇక దర్శకుడు ఎన్ శ్రీకాంత్ రెడ్డి విషయానికి వస్తే..తాను ఈ చిత్రానికి బిలో యావరేజ్ వర్క్ అందించాడు అని చెప్పాలి. కథని ఎలాగో కొత్తది తీసుకోలేదు కనీసం కథనం అయినా కాస్త ఎంగేజింగ్ గా తెరకెక్కించాల్సింది. కేవలం యాక్షన్ ఎపిసోడ్స్ నే సాలిడ్ గా తెరకెక్కించాలి అని ఫిక్స్ అయ్యారో ఏమో కానీ వాటిని మాత్రం బాగానే ఎలివేట్ చేశారు. అలాగే కొన్ని సన్నివేశాలను ఇంకా బెటర్ గా ప్రెజెంట్ చేయాల్సి ఉంది.

**తీర్పు:** ఇక మొత్తంగా చూసినట్టు అయితే ఈ "ఆదికేశవ" చిత్రంలో మెయిన్ లీడ్ ఓకే అనిపిస్తారు. అలాగే మంచి మాస్ మూమెంట్స్ కూడా సాలిడ్ గా ఉన్నాయి. కానీ కథ కథనాలు మాత్రం సినిమాలో బలహీనతగా అనిపిస్తాయి. ఫస్టాఫ్ కంటే కొంచెం బెటర్ గా సెకండాఫ్ ఉంటుంది. మరి వీటితో అంచనాలు చాలా తక్కువ పెట్టుకొని అది కూడా మరి కేవలం మాస్ యాక్షన్ లవర్స్ అయితే ఒక్కసారి ట్రై చేయవచ్చు.



## తెలంగాణలో నేడు, రేపు ప్రియాంక ఎన్నికల ప్రచారం..

తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి మరో 4 రోజుల సమయం మాత్రమే ఉండడంతో వివిధ పార్టీల నుంచి ఢిల్లీ నేతలు రాష్ట్రానికి క్యూ కడుతున్నారు. ఎన్నికల ప్రచారంలో ఆయన ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ క్రమంలో ప్రియాంక గాంధీ నేటి నుంచి రెండు రోజుల పాటు తెలంగాణలో పర్యటించనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ జెట్ స్పీడ్‌తో దూసుకుపోతుంది. ఆ పార్టీ జాతీయ స్థాయి అగ్రనేతలు ఇప్పటికే ప్రచారంలో తమ సత్తా చాటుతున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణలో పలు పార్టీల ప్రచారంలో ప్రియాంక గాంధీ పాల్గొననున్నారు. ప్రియాంక గాంధీ నేటి నుంచి ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రియాంక గాంధీ పర్యటన ఖరారైంది. ప్రియాంక గాంధీ 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రచారం చేయనున్నారు. ఈరోజు ఉదయం 11 గంటలకు పాలకుర్తిలో జరిగే సమావేశానికి ప్రియాంక హాజరుకానున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు హుస్నాబాద్, సాయంత్రం 4 గంటలకు ధర్మపురిలో జరిగే సభలో ఆయన ప్రసంగిస్తారు. 25న పాలేరు, ఖమ్మం, వైరా, మదీరా నాలుగు నియోజకవర్గాల్లో ప్రియాంక గాంధీ ప్రచారం నిర్వహించనున్నారు. ఈరోజు కొత్తగూడెంలో ప్రియాంక గాంధీ రోడ్ షోలో పాల్గొననున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయం సాధించాలని కోరుతూ ప్రియాంక గాంధీ, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా రోడ్‌షో, ప్రజాభేరి సభలో పాల్గొంటారు. పాత డిపో నుంచి మూడు పట్టణాల వరకు రోడ్ షో నిర్వహిస్తారు. ప్రియాంక గాంధీ ఈరోజు రాత్రి ఖమ్మంలో బస చేయనున్నారు.



## తెలంగాణను భ్రష్టు పట్టించిన్రు విజయశాంతి

కేసీఆర్ ఒక్కడి పోరాటంతోనే తెలంగాణ ఏర్పడలేదని, వందలాది మంది యువకుల బలిదానాలతో రాష్ట్రం ఆవిర్భవించిందని కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ విజయశాంతి చెప్పారు. వర్ధన్నపేట కాంగ్రెస్ క్యాండిడేట్ నాగరాజుకు మద్దతుగా హనుమకొండ మండలం గుండ్ల సింగారం కాలనీలో గురువారం ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ ఎన్నో ఆశలతో ఏర్పడిన తెలంగాణను భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియంత సర్కార్‌ను గద్దె దింపితేనే రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందన్నారు. ఇప్పుడు సరైన నిర్ణయం తీసుకోకపోతే మరో ఐదేళ్లు బాధపడాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు నమిండ్ల శ్రీనివాస్, పెరుమాండ్ల రామకృష్ణ, బక్క జడ్సన్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పిల్లి వెంకటనరసింహారెడ్డి, కుందూరు వెంకటరెడ్డి పాల్గొన్నారు.



## రాజస్థాన్‌లో రేపే పోలింగ్

రేపే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. దాదాపు గత నెలన్నర రోజులుగా జరుగుతున్న ఎన్నికల ప్రచారానికి నిన్న (గురువారం) సాయంత్రం 6 గంటలకు తెర పడింది. ఇక, రాజస్థాన్‌లో 200 నియోజకవర్గాలు ఉండగా.. 199 స్థానాలకు ఒకేరోజు పోలింగ్ కొనసాగనుంది. రాష్ట్రంలో మొత్తం 5.25 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. 51 వేల 756 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల కమిషన్ అధికారులు ఏర్పాటు చేశారు. రాజస్థాన్ లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి 682 కోట్ల రూపాయల విలువైన సొత్తును అధికారులు సీజ్ చేశారు. ఇక, డిసెంబర్ 3వ తారీఖున ఎన్నికల ఫలితాలను ఎన్నికల కమిషన్ విడుదల చేయనుంది. అయితే, మొత్తం 1875 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వీరిలో 183 మంది స్త్రీలు, 1692 మంది పురుషులు ఉండగా.. జోత్వారా అసెంబ్లీ సెగ్మెంట్‌లో అత్యధికంగా 18 మంది, లాల్సోట్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అత్యల్పంగా ముగ్గురు అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 99, బీజేపీ 73 అసెంబ్లీ సీట్లను గెల్చుకున్నాయి. అయితే, అబు పింద్వారా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 4 వేల 921 అడుగుల ఎత్తైన ప్రదేశంలో ఉన్న షేర్‌గావ్ ప్రజలు తమ స్వగ్రామంలోని పోలింగ్ బూత్‌లో రేపు ఓటు వేయబోతున్నారు.




## ఆధార్ అప్డేట్ చేసుకోని వారికి గుడ్ న్యూస్..!

భారతదేశంలో ప్రతి చిన్న అవసరానికి ఆధార్ తప్పనిసరి అయింది. 10 సంవత్సరాలుగా ఆధార్‌ను అప్డేట్ చేసుకోని వారు ఆధార్‌ను అప్‌డేట్ చేస్తే సేవకు ఛార్జీ తీసుకోబడదు. అయితే, ఈ గడువు డిసెంబర్ 14 వరకు ఉంది. ఆన్‌లైన్ ఆధార్ అడ్రస్ అప్డేట్ ఎటువంటి రుసుము వసూలు చేయదు. అంతే కాకుండా, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా పేరు, చిరునామా, పుట్టిన తేదీ, లింగం, మొబైల్ నంబర్, ఈ-మెయిల్ తదితర వివరాలను సవరించడానికి లేదా సరిదిద్దడానికి అవకాశం ఉంది.

# తొలి టీ20లో ఆస్ట్రేలియా చిత్తు

వరల్డ్ కప్ ఫైనల్ ఓటమికి భారత యువ కెరటాలు ప్రతీకారం తీర్చుకున్నారు. గురువారం వైజాగ్ వేదికగా జరిగిన తొలి టీ20లో భారత జట్టు 2 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ 208 పరుగుల భారీ స్కోర్ చేయగా.. ఛేదనలో భారత బ్యాటర్లు మరో బంతి మిగిలివుండగానే లక్ష్యాన్ని ఛేధించారు. ఇషాన్ కిషన్(58; 39 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సులు), సూర్యకుమార్ యాదవ్(80; 42 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సులు) రాణించారు. 209 పరుగుల భారీ ఛేదనలో భారత జట్టు ఆమంచి ఆరంభం లభించలేదు. తొలి ఓవర్‌లోనే వైస్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(0) డైమండ్ డక్‌గా పెవిలియన్ చేరాడు. ఆపై కొద్దిసేపటికే భారీ షాట్లతో కనిపించిన యశస్వీ జైస్వాల్(21) స్మిత్‌కు సులువైన క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో భారత్ 22 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఆ సమయంలో ఇషాన్ కిషన్- సూర్య జోడి జట్టును ఆదుకున్నారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 112 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అనంతరం ధాటిగా ఆడే ప్రయత్నంలో కిషన్(58; 39 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సులు) వెనుదిరగగా.. క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ (12; 10 బంతుల్లో 2 ఫోర్లు) దూకుడుగా ఆడలేకపోయాడు. మరో ఎండ్‌లో సూర్య(80) మాత్రం రిక్వైర్డ్ రన్‌రేట్ అదుపులో ఉండేలా తన దూకుడు కొనసాగించాడు. ఆఖరిలో అతను ఔటైనా.. రింకూ సింగ్(22 నాటౌట్; 14 బంతుల్లో 2 ఫోర్లు) జట్టును విజయతీరాలకు చేర్చాడు.

### జోష్ ఇంగ్లిస్ సెంచరీ

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు ఆసీస్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 208 పరుగుల భారీ స్కోర్ చేసింది. జోష్ ఇగ్లిస్(110; 50 బంతుల్లో 11 ఫోర్లు, 8 సిక్సులు) మెరుపు సెంచరీ చేయగా.. స్టీవ్ స్మిత్(52; 41 బంతుల్లో 8 ఫోర్లు) అర్ధ శతకం బాదాడు.

### ఈ ఆట ఫైనల్లో ఆడుంటేనా!

ఛేదనలో భారత్‌కు శుభారంభం దక్కలేదు. తొలి ఓవర్‌లోనే రుతురాజ్ వెనుదిరగగా.. కాసేపటికే యశస్వి ఔటయ్యాడు. దీంతో భారత్ 22/2తో కష్టాల్లో పడింది. ఈ సమయంలో ఇషాన్ కిషన్, సూర్యకుమార్ చక్కటి పోరాటం కనబర్చారు. ఇటీవల ముగిసిన వరల్డ్‌కప్‌లో ప్రాతినిధ్యం వహించిన ఈ ఇద్దరూ కంగారూలకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగారు. ఆరంభంలో కాస్త ఆచితూచి ఆడటంతో సాధించాల్సిన రన్‌రేట్ పెరిగిపోగా.. క్రీజులో కుదురుకున్నాక భారీ షాట్‌లతో స్కోరుబోర్డును పరుగులు పెట్టించారు. ఈ క్రమంలో మొదట ఇషాన్ 37 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకోగా.. సూర్య 29 బంతుల్లో ఆ మార్క్ చేరుకున్నాడు. వరల్డ్‌కప్ ఫైనల్లో అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో బ్యాటింగ్ చేస్తూ.. తనదైన మార్క్ చూపెట్టలేకపోయిన సూర్యకుమార్.. ఈ సారి ధాటిగా ఆడాడు. మైదానం నలువైపులా షాట్లు ఆడుతూ పరుగులు రాబట్టాడు. మిస్టర్ 360 దూకుడు చూసిన ప్రతి ఒక్కరూ 'ఈ ఆట ఫైనల్లో ఆడుంటేనా..!' అనుకోక మానరు. విజయానికి 15 పరుగులు కావాల్సిన సమయంలో సూర్య ఔటైనా.. రింకూ సింగ్ లాంఛనాన్ని ముగించాడు.

### కిక్కిరిసిన స్టేడియం

వన్డే ప్రపంచకప్ ఫైనల్లో పరాజయం అనంతరం సరిగ్గా నాలుగు రోజుల తర్వాత టీమ్ఇండియా తిరిగి మైదానంలో అడుగు పెట్టగా.. అభిమానులు బ్రహ్మరథం పట్టారు. వరల్డ్‌కప్ ఫైనల్లో భారత జట్టు ప్రదర్శన ప్రేక్షకుల మనసులపై ఎలాంటి ప్రభావం చూపలేదని విశాఖ నగరం నిరూపించింది. మ్యాచ్ ఆరంభానికి రెండు గంటల ముందు నుంచే.. ఏసీఏ వీడీసీఏ మైదానానికి పెద్ద సంఖ్యలో అభిమానులు చేరుకున్నారు. ఎటు చూసినా నీలి జెర్సీలతో స్టాండ్స్ నిండిపోగా.. మనవాళ్లు మంచి షాట్ ఆడిన ప్రతిసారీ.. మైదానం ఊగిపోయింది. ముఖ్యంగా ఇషాన్, సూర్యకుమార్ భారీ షాట్లతో విరుచుకుపడుతున్న సమయంలో అభిమానులు స్టేడియాన్ని హోరెత్తించారు. దీంతో ఫలితంతో సంబంధం లేకుండా.. టీమ్ఇండియాకు తమ మద్దతు కొనసాగుతుందని అభిమానులు తేల్చి చెప్పినట్లైంది!






## నా భవిష్యత్ మీ చేతుల్లో ఉంది ఆది శ్రీనివాస్

'నేను ఇక్కడే పుట్టిన..ఇక్కడే పెరిగిన..నా కట్టె కాలే వరకూ మీతోనే ఉంటా..' తన భవిష్యత్ మీచేతిలో పెట్టానని ఒక్కసారి అవకాశం కల్పించి తనను గెలిపించాలని వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అభ్యర్థించారు. గురువారం తన సొంత గ్రామం రుద్రంగి మండల కేంద్రంలో, చందుర్తిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నాలుగుసార్లు ఓడిపోయానని ఈసారి తనకు అవకాశం కల్పించమని ప్రాధేయపడ్డారు. బీఆర్ఎస్,బీజేపీ అభ్యర్థులు స్థానికులు కాదని, ఎన్నికలప్పుడే వస్తారని ఆరోపించారు. చుట్టపుచూపు తీరుగా వచ్చేటోళ్లని నమ్మితే మోసపోతామన్నారు. సొంత గ్రామంలో ఒక్క ఓటు పోకుండా తనకు ఓటేసి గెలిపించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్ పాల్గొన్నారు.

## 'కాంగ్రెస్ వాళ్లు అలా చేస్తారు.. అప్రమత్తంగా ఉండండి'


డీప్‌ఫేక్‌పై BRS శ్రేణులు, అభిమానులను మంత్రి కేటీఆర్ అప్రమత్తం చేశారు. పోలింగ్ దగ్గరపడడంతో డీప్‌ఫేక్‌లు చాలా రావొచ్చన్నారు. ఎన్నికల్లో ఓటమి అంచున ఉన్న కాంగ్రెస్ పార్టీ రానున్న 4-5 రోజుల్లో అనేక ఫేక్ వీడియోలు, ఫేక్ వార్తలు ప్రచారం చేసే అవకాశం ఉందని.. ఓటర్లను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ వాళ్లు ఇలా చేస్తారని.. బీఆర్ఎస్ సైనికులు అప్రమత్తంగా ఉండి ఓటర్లను ఇలాంటి వాటి విషయంలో చైతన్యం చేయాలని సూచించారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

## తెలంగాణ ప్రజలకు
# రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ



తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. బీజేపీ-బీఆర్ఎస్‌లు కుమ్మకు రాజకీయాలతో మభ్య పెట్టాలని చూస్తున్నాయని.. ప్రజలు ఇది గమనించి ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని లేఖలో కోరారాయన. "బీజేపీ-బీఆర్ఎస్‌లు కుమ్మక్కు అయ్యాయి. కాంగ్రెస్ నేతల ఇళ్లపై ఐటీ, ఈడీ దాడులు చేయిస్తున్నాయి. అత్యున్నత ప్రభుత్వ సంస్థల్ని.. రాజ్యాంగబద్ధ వ్యవస్థల్ని మోదీ, కేసీఆర్‌లు రాజకీయ క్రీడలో పావులుగా మార్చారు. ఆ రెండు పార్టీలో చేరినవాళ్లు పవిత్రులు.. ఇతర పార్టీలో చేరి ప్రజల తరఫున పోరాడితే వాళ్లు ద్రోహులా?. అటు కంలో.. ఇటు రాష్ట్రంలో ప్రశ్నించే ంతుకలు లేకుండా చేస్తున్నారు. రాష్ట్రంలో తిపక్షమే ఉండకూడదు... ప్రశ్నించే గొంతులే గలకూడదన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇది జేపీ-బీఆర్ఎస్ మధ్య కుదిరిన కామన్ నిమమ్ ప్రోగ్రాం ఇది" అని లేఖలో పేర్కొన్నా యన. కేవలం కాంగ్రెస్ నాయకులే టార్గెట్ ఈడీ, ఐటీ దాడులు ఎందుకు జరుగు న్నాయి?. వీటి వెనుక ఉన్న అదృశ్య హస్తాలు వరివి?!. కాంగ్రెస్ నేతలను వేధించాలన్న ఆదేశాలు ఈడీ, ఐటీ సంస్థలకు ఎక్కడ నుండి అందుతున్నాయి?. గడచిన పదేళ్లలో మోదీ - షా ఆదేశాలు లేకుండా ఈడీ, ఐటీ సంస్థల్లో చీమచిటుక్కు మన్నది లేదు. కాంగ్రెస్ నేతల ఇళ్లపై జరుగుతోన్న దాడుల వెనుక ఎవరున్నారో తెలంగాణ సమాజం అర్థం చేసుకోవాలి అని లేఖ ద్వారా కోరారు రేవంత్. కాంగ్రెస్ గెలుపు అవకాశాలు పెరుగుతున్న కొద్దీ... ఈడీ, ఐటీ దాడులూ పెరుగుతున్నాయి. అమిత్ షా - కేసీఆర్ కలిసి ప్రణాళిక రచించడం. పీయూష్ గోయల్, కేటీఆర్ కలిసి దానిని అమలు చేయడం... ఇదే కదా జరుగుతున్నది!. ప్రతి రోజు సూర్యుడు అస్తమించగానే.. వీళ్ల కుట్రలకు పథక రచన జరుగుతోంది. కేసీఆర్కు వందల కోట్ల విరాళాలు ఇచ్చిన వ్యక్తుల జోలికి ఆ సంస్థలు వెళ్లవు. కాళేశ్వరం కుంగి అవినీతి బట్టబయలైతే ఆ సంస్థలు కేసీఆర్ ను ప్రశ్నించవు. కానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి, కేఎల్ఆర్, తుమ్మల ఇళ్లపై.. తాజాగా వివేక్ వెంకట స్వామి ఇళ్లు, కార్యాలయాలపై మాత్రం విరుచుకుపడుతున్నారు. మీ పార్టీలో ఉన్నప్పుడు కనిపించని పన్ను ఎగవేతలు... కాంగ్రెస్ పార్టీలో చేరగానే కనిపిస్తున్నాయా?!. పోటీ చేసే అభ్యర్థుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘం పై కూడా ఉంది. నేను బీజేపీ - బీఆర్ఎస్ పార్టీలను హెచ్చరిస్తున్నా. మీ పతనం మొదలైంది. మీ క్షుద్ర రాజకీయాలకు కాలం చెల్లింది. మీ కవ్వింపు చర్యలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో మరింత కసిని పెంచాయి. వారికి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుంది. ఎన్ని ఇబ్బందులు పెట్టినా, మరెన్ని దాడులు చేసినా రేపటి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఆపలేరు" అని రేవంత్‌రెడ్డిలో లేఖలో పేర్కొన్నారు.



## హాట్ లుక్‌లో
# శ్రుతి హాసన్

గుర్తింపు సంపాదించుకుంది. కథానాయికగానే కాకుండా సింగర్ గానూ ఈ అమ్మాయికి మంచి ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తొలి సినిమా బాక్సాఫీస్ వద్ద అంతగా మెప్పించకపోయినా.. ఈ ముద్దుగుమ్మ నటనకు మాత్రం మంచి మార్కులే పడ్డాయి. ఒకప్పుడు బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు.. కానీ ప్రస్తుతం చేతిలో రెండు చిత్రాలు మాత్రమే ఉన్నాయి. ఈ ఏడాది ప్రారంభంలోనే బ్లాక్ బస్టర్ హిట్స్ ఖాతాలో వేసుకుంది. మల్టీటాలెంటెడ్ గా నిరూపించుకున్న శ్రుతి హాసన్.. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్. ఇప్పుడు ఈ బ్యూటీ సలార్ సినిమా కోసం ఎదురు చూస్తుంది. కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తోన్న ఈ సినిమాలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తుండగా.. మలయాళీ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. హోంబలే ఫిల్మ్స్ బ్యానర్ పై నిర్మిస్తోన్న ఈ సినిమాను డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు.





## ఇది బిగ్ మూమెంట్.. చాలా సంతోషంగా ఉంది
### సూర్యకుమార్

భారత జట్టుకు కెప్టెన్సీ చేసే అవకాశం దక్కడం తనకు బిగ్ మూమెంట్ అని టీమిండియా తాత్కలిక కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. దేశానికి ప్రాతినిథ్యం వహించడం తనకు చాలా సంతోషంగా ఉందన్నాడు. రింకూ సింగ్ అసాధారణ ఫినిషింగ్‌తోనే తాము విజయం సాధించామని సూర్య తెలిపాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా వైజాగ్ వేదికగా గురువారం జరిగిన తొలి టీ20లో భారత్ 2 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించింది. చివరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో రింకూ అద్భుత బ్యాటింగ్‌తో భారత్ విజయం సాదించింది. మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... 'కుర్రాళ్లంతా అద్భుత ప్రదర్శన కనబర్చడం చాలా సంతోషంగా ఉంది. వారి ఎనర్జీ సూపర్బ్. ఓ దశలో మేము ఒత్తిడికి గురయ్యాము. కానీ ప్రతి ఒక్కరూ ఆడిన విధానం అద్భుతం. ఇది నాకు గర్వించదగిన క్షణం. దేశానికి ప్రాతినిథ్యం వహించడం గొప్ప విషయం. అయితే కెప్టెన్సీ చేసే అవకాశం దక్కడం నాకు బిగ్ మూమెంట్. మంచు వస్తుందని భావించాం కానీ రాలేదు. ఇది చిన్న మైదానం కావడంతో బ్యాటింగ్ చేయడం చాలా సులువని నాకు తెలుసు. ఆస్ట్రేలియా ఆడిన తీరు చూస్తే 230-235 పరుగులు చేస్తారని భావించాను. కానీ మా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేసి కట్టడి చేశారు' అని అన్నాడు. 'ఫ్రాంచైజీ క్రికెట్‌లో మేము చాలాసార్లు అలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నాము. నీ ఆటను ఆస్వాదిస్తూ సత్తా చూపించమని ఇషాన్ కిషన్‌కు చెప్పా. డ్రెస్సింగ్ రూమ్‌లోనే నా కెప్టెన్సీని వదిలేసి బ్యాటింగ్‌ను ఆస్వాదించే ప్రయత్నం చేశా. ఇక్కడి వాతావరణం బాగుంది. ముఖ్యంగా ప్రేక్షకులు అండగా నిలిచారు. రింకూ సింగ్ ఆడిన తీరు పట్ల చాలా సంతోషంగా ఉన్నాను. తీవ్ర ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఉన్నాడు. చివరి ఓవర్లలో ఆస్ట్రేలియాను తక్కువ స్కోర్‌కే పరిమితం చేయడంలో మా బౌలర్లు విజయం సాధించారు' అని సూర్యకుమార్ యాదవ్ చెప్పాడు.

## మరో మూడు రోజులు
# హైదరాబాద్, తెలంగాణలో వర్షాలు

ఈ నెల 25వ తేదీ నాటికి దక్షిణ అండమాన్ సముద్రం & పరిసరాల్లో ఉపరితల ఆవర్తనం ఉద్భవించే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో నవంబర్ 26 నాటికి దక్షిణ అండమాన్ సముద్రం పరిసరాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ నవంబర్ 27వ నాటికి ఆగ్నేయ బంగాళాఖాతాన్ని ఆనుకుని ఉన్న అండమాన్ సముద్రం మీద వాయు గుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది వాతావరణ శాఖ.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ మరియు యానాం లో దిగువ ట్రోపో ఆవరణంలో తూర్పు/ ఈశాన్య గాలులు వీస్తాయని.. రాబోవు మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో నవంబర్ 23న భారీ వర్షం కురిసింది. హైదరాబాద్



నగరంలో చెదురుమదురు చినుకులు కురిశాయి. సాయంత్రం వరకు ఈ వర్షం తీవ్రమైంది, హయత్‌నగర్ వంటి కొన్ని ప్రాంతాల్లో రాత్రి 7 గంటల వరకు 7 మిల్లీమీటర్ల వరకు వర్షపాతం నమోదైంది. రానున్న మూడు రోజుల్లో అంటే నవంబర్ 25, 26, 27 తేదీల్లో.. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) హైదరాబాద్ అంచనా వేసింది. వాతావరణ శాస్త్రవేత్తల ప్రకారం, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఫలితంగా వర్షాలు కురుస్తున్నాయని, ఇది రాష్ట్రవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులను ప్రభావితం చేస్తుందని భావిస్తున్నారు. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ (టీఎస్‌డీపీఎస్) గణాంకాల ప్రకారం.. నవంబర్ 23న సాయంత్రం 7 గంటల వరకు చాంద్రాయణగుట్టలో 6.8 మి.మీ, రాజేంద్రనగర్‌లో 5.5 మి.మీ. నగరంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదైందని, మహబూబాబాద్ జిల్లాలో 4.8 సెంటీమీటర్లు, యాదాద్రి భువనగిరిలో 3.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని టీఎస్‌డీపీఎస్ గణాంకాలు చెబుతున్నాయి. IMD కూడా రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలో తగ్గుదలని అంచనా వేసింది. దీని ప్రకారం కనిష్ట ఉష్ణోగ్రతలు 19 డిగ్రీల సెల్సియస్‌గా ఉండే అవకాశం ఉంది.

## క్రెడిట్ కార్డులు, పర్సనల్ లోన్లపై
# ఆర్‌బీఐ కఠిన నిబంధనలు

క్రెడిట్‌కార్డ్‌సహా వ్యక్తిగత రుణ మంజూరీలపై నిబంధనలను కఠినతరం చేస్తూ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఇటీవల తీసుకున్న నిర్ణయం బ్యాంకులు, నాన్-బ్యాంకు ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీ)ల రుణ వృద్ధికి విఘాతం కలిగిస్తుందని ఫిచ్ రేటింగ్స్ ఒక నివేదికలో పేర్కొంది. ఇది బ్యాంకింగ్ వ్యవస్థ స్థిరత్వానికి ఉద్దేశించిన "ముందస్తు" చర్యని బుధవారం గవర్నర్ శక్తికాంతదాస్ పేర్కొన్నారు. వ్యక్తిగత రుణ మంజూరీల విషయంలో బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల రిస్క్ కేటాయింపులను 25 శాతం పెంచుతూ ఆర్‌బీఐ కీలక నిబంధనలు తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ నాటికి వార్షికంగా ఈ రుణ విభాగం 30 శాతం పెరుగుదల దీనికి నేపథ్యం. ఆర్‌బీఐ నిర్ణయంతో బ్యాంకింగ్, ఎన్‌బీఎఫ్‌సీలు అన్‌సెక్యూర్డ్ వ్యక్తిగత రుణ మంజూరీల విషయంలో ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. మూలధనంపై కూడా ఈ నిర్ణయ ప్రభావం ఉంటుందన్న విశ్లేషణలు ఉన్నాయి.



## 2ప్లస్2 గన్‌మెన్లతో భద్రత కల్పించాలని
# పిటిషన్ వేసిన బర్రెలక్క..
### నేడు విచారణ చేపట్టనున్న హైకోర్టు

మనది ప్రజాస్వామ్యం. ఎవరైనా ఎన్నికల్లో పాల్గొనవచ్చు. తమకు అనుకూలంగా ప్రచారం చేసుకోవచ్చు. తుది తీర్పు ప్రజలదే. ఇటీవల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ చాలా మంది యువకులు రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవలు చేయాలని భావిస్తున్నారు. అందులో నాగర్ కర్నూల్ జిల్లా కొల్హాపూర్ నియోజకవర్గం నుంచి బర్రెలక్క (శిరీష) అనే యువతి ఎన్నికల బరిలో నిలిచారు. నామినేషన్ వేసేందుకు సిద్ధమైన రోజు మొదలు నేటి వరకూ ఆమెకు బెదిరింపులు, దాడులు ఎదురవుతూనే ఉన్నాయి. అయినప్పటికీ ఎక్కడా తగ్గడం లేదు ఈ యువతి. తాజాగా కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.'నేను ఓట్లు చీల్చుతాననే భయంతోనే కొందరు నాపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. నా తమ్ముడిపై దాడికి పాల్పడింది ఎవరో, వారు ఏ పార్టీకి చెందిన వారో కూడా తనకు తెలుసన్నారు. కానీ వాళ్ల వివరాలు ఇప్పుడు వెల్లడించనన్నారు. ప్రాణం పోయినా ఈ పోరాటంలో వెనుకడుగు వేయను' అంటున్నారు. 'నేను ఇప్పుడు ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. భవిష్యత్తులో 1000 అడుగులు వెనక్కి వేసినదాన్ని అవుతా అన్నారు. యవతకు ఇది తప్పుడు సంకేతం ఇస్తుందని తెలిపారు. నాకు మద్దతుగా ప్రచారం చేస్తున్న మధు అనే యువకుడిని సాఫ్ట్‌వేర్ ఉద్యోగం నుంచి తొలగించారు. తనకు అండగా నిలుస్తున్న వారిని బెదిరిస్తున్నారు అంటూ ఆరోపణలు చేశారు. ఇలాంటివి ఎన్ని సంఘటనలు ఎదురైనా నేను దేనికీ భయపడను' అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఇదిలా ఉంటే రెండు రోజుల క్రితం తనపై జరిగిన దాడిని ఖండిస్తూ.. తనకు భద్రతను కల్పించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈమెకు మద్దతుగా అంతర్జాతీయ న్యాయవాదుల సంఘం నాయకులు కావేట శ్రీనివాసరావు, కరణం రాజేశ్, ఆదిత్య దొడ్డల అండగా ఉంటామని ప్రకటించారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, బర్రెలక్కకు రక్షణ కల్పించాలని ఎస్పీని కోరుతామన్నారు. గతంలో జరిగిన దాడి నేపథ్యంలో తనకు 2ప్లస్2 గన్‌మెన్లతో భద్రత కల్పించాలని కోరుతూ బర్రెలక్క (కర్నె శిరీష) హైకోర్టులో ఫిటిషన్ దాఖలు చేశారు. ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ హోంశాఖ ప్రధాన కార్యదర్శి, చీఫ్ ఎలక్షన్ కమిషన్, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఆదేశాలు జారీచేయాల్సిందిగా కోర్టును కోరారు. దీనిపై నేడు విచారణ చేపట్టనుంది న్యాయస్థానం. ఒకవేళ కోర్టు సానుకూలంగా స్పందించి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకూ ఈమెకు భద్రత కల్పించాలని తీర్పు వెలువరిస్తే రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశ వ్యాప్తంగా సంచలనంగా మారే అవకాశం ఉంది.